జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | 17 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 7

## మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు కారణాలు

- పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని, ప్రతిఒక్కరూ నియమ, నిబంధనలు పాటించడంతో పాటు మైండ్సెట్ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అరైవ్–అలైవ్ కార్యక్రమాన్ని

మిగతా 2 లో...





# వేసవి వేళ పిల్లలు భద్రం

- ప్రాణాలు తీస్తున్న ఈత సరదా
- తల్లిదండ్రులకు తప్పని కడుపుకోత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:** వేసవి సెలవులు సమీపిస్తున్న నేపథ్యంలో పిల్లలు ఉత్సాహంగా గడపడానికి గోదావరి నది, కిన్నెరసాని ప్రాజెక్ట్, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లే ప్రమాదం ఉంది. భద్రాచలం, మణుగూరు ప్రాంతాల్లో గోదావరి వద్ద, పాల్వంచలో కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురైన సంఘటనలు గతంలో అనేకం చోటు చేసుకున్నాయి.సరదాగా ఈతకు వెళ్లిన పిల్లలు ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చిన ఘటనలు జిల్లాలో ఆందోళన కలిగిస్తున్నాయి. అవగాహన లేమి, నీటి లోతు అంచనా వేయలేకపోవడం, ఈత రాకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గోదావరి, కిన్నెరసాని వంటి నీటి వనరుల్లో పెరిగిన నాచు, మొక్కలు కాళ్లకు చిక్కి బయటకు రాలేక మృతి చెందుతున్న సంఘటనలు కూడా నమోదవుతున్నాయి.

### ››› వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం ప్రమాదకర ప్రయాణం////

వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల పిల్లలు గోదావరి, కిన్నెరసాని ప్రాజెక్ట్, చెరువులు, కుంటల వద్దకు వెళ్లడం సాధారణమైంది. అయితే తల్లిదండ్రులు కోప్పడతారనే భయంతో కొందరు చెప్పకుండానే స్నేహితులతో వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలని, ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు సమాచారం ఇవ్వాలని వారికి అలవాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈత రాని పిల్లలను నీటి వనరుల వద్దకు పంపకపోవడం మంచిదని పేర్కొంటున్నారు. పిల్లలకు ఈతపై ఆసక్తి ఉంటే తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే నేర్పించడం అవసరమని అంటున్నారు.

### ››› ప్రమాదాలకు కారణాలు ఇవే//

అవగాహన లోపం, నీటి లోతు తెలియకపోవడం, సరదాగా పోటీలు పెట్టుకోవడం, పైనుంచి

మిగతా 2 లో...



## ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం , ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమై అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. సభలో రహదారి భద్రత (అరైవ్ అలైవ్), వ్యవసాయం, విద్య, వైద్య, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మహిళా సంఘాలు తదితర శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు వెల్లడించారు. అనంతరం సర్పంచులు తమ గ్రామాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామ స్థాయి సమస్యల పరిష్కారం వేగవంతమవుతోందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా పర్యవేక్షణ పెంచాలని ధాన్యం కొనుగోలు నేపథ్యంలో రైతులు ముందస్తు బుకింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతను కచ్చితంగా పాటించాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్చాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు చలివేంద్రాలు,

మిగతా 2 లో...

## ఐటీడీఏ పాఠశాలల్లో సీబీఎస్ఈలో నూరు శాతం ఫలితాలు



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 16 , ప్రజా జ్యోతి,** భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని నిర్వహిస్తున్న ఈఎంఆర్ ఎస్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం విద్యార్థులు విజయం సాధించారు. ఇందులో 18 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ తెలిపారు. ఖమ్మం రీజియన్ లోని ఈఎంఆర్ ఎస్ పాఠశాలలు గండుగులపల్లి, పాల్వంచ, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, టేకులపల్లి, గుండాల, సింగరేణి పాఠశాలల్లో 225 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 225 మంది పాసయ్యారని, 100% రిజల్ట్ వచ్చిందని, బాలురు 230 మంది పరీక్షలు రాయగా

మిగతా 2 లో...

- సీసీటీవీ ఫుటేజ్ తో వెలుగులోకి వచ్చిన వైనం!
- ద్విచక్ర వాహనంపై స్క్రాప్ తరలింపు!
- విజిలెన్స్ అధికారుల విచారణ!
- చోరీకి పాల్పడ్డ సెక్యూరిటీ గార్డు పై చర్యలు ఉంటాయా?
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం
- పూర్తి స్థాయిలో విచారణ చేసేనా!
- అధికారులు ఎలా స్పందించేనో!




2 లో..

# సెక్యూరిటీ గార్డు... స్క్రాప్ దొంగతనం!

## ప్రతి గ్రామపంచాయతీని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి



(మొదటి పేజీ తరువాయి... )

ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని తెలిపారు. గ్రామాభివృద్ధిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతారం గ్రామంలో ఫ్లోరైడ్ సమస్యపై స్పందించిన కలెక్టర్, సురక్షిత తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు కారణాలు

(మొదటి పేజీ తరువాయి... )

నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన సూచనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన భద్రాచలం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ తో కలిసి మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం వద్దు... పరిమితికి మించి వాహనాలు నడపొద్దని సూచించారు. వాహనదారుడు యాక్సిడెంట్ కు గురైతే తానే కాకుండా కుటుంబాన్ని బాధ పెట్టినవారవుతారన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తే మానవ రక్షణ ఉంటుందన్నారు. అదేవిధంగా మండలస్థాయిలో వివిధ శాఖల అధికారులు తమతమ శాఖలో జరుగుతున్న పనులు, చేపట్టే పనులను వివరించారు. అనంతరం వివిధ సంఘాల మహిళలు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మందా నాగరాజు, ఎంఈవో యదుసింహరాజు, ఎస్సెలు మేడా ప్రసాద్, నాగభిక్షం, మోరంపల్లిబంజర్ పీహెచ్సీ వైద్యులు నగేష్, ట్రాన్స్కో ఏఈ ఉపేందర్, ఇరిగేషన్ ఏఈ గణేష్నాయక్, పీఆర్ ఏఈ చక్రధరాచారి, భజన సతీష్ కుమార్, ఆయా పంచాయతీల సర్పంచ్లు, కార్యదర్శులు, ఐకేపీ, ఆశా, ఏఎన్ఎంలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీడీఏ పాఠశాలల్లో సీబీఎస్ఈలో నూరు శాతం ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి... )

229 మంది పాసయ్యారని, 99.57 పర్సంటేజ్ వచ్చింది. అలాగే మొత్తం బాలురు బాలికలు కలిపి 455 మంది పరీక్షలు రాయగా 454 మంది పాసయ్యారని, ,99.78 శాతం పర్సంటేజ్ వచ్చిందని తెలిపారు. ఏడు ఈఎంఆర్ ఎస్ పాఠశాలల్లో 100 శాతం, ఒక పాఠశాలకు 98.25% పర్సంటేజ్ రావడం జరిగిందని, ఈ సందర్భంగా సి బి ఎస్ ఇ పదో తరగతి పరీక్షలు అత్యుత్తమ మార్కులు సాధించిన 18 మంది విద్యార్థిని విద్యార్థులకు పీవో రాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సింగరేణి ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్



**టేకులపల్లి,ఏప్రిల్16, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలోని సిఈఆర్ క్లబ్లో సింగరేణి ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ ఏరియా జిఎం కృష్ణయ్య ఆదేశాల మేరకు గురువారం ఎస్ ఓ టు జి ఎం రామ స్వామి ఫ్రెష్అల్లాట్మెంట్ అర్హులైన ఉద్యోగులకు ఎం.డి క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ హాజరై ఉద్యోగులు అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని ఆయన తెలిపారు. అలాగే క్వార్టర్ అలాట్మెంట్ కమిటి సభ్యులు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణం గా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో డిజియం (పర్సనల్ )అజ్మీర తుకారాం,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.సుధాకర్,క్లార్క్ జి.వీరన్న ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

- సీసీటీవీ ఫుటేజ్ తో వెలుగులోకి వచ్చిన వైనం!
- ద్విచక్ర వాహనంపై స్క్రాప్ తరలింపు!
- విజిలెన్స్ అధికారుల విచారణ!
- చోరీకి పాల్పడ్డ సెక్యూరిటీ గార్డు పై చర్యలు ఉంటాయా?
- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం
- పూర్తి స్థాయిలో విచారణ చేసేనా!
- అధికారులు ఎలా స్పందించేనో!



# సెక్యూరిటీ గార్డు... స్క్రాప్ దొంగతనం!

**ఇల్లందు, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:** ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేడనే నానుడి మాట నిజమే అయినప్పటికీ... నిఘానేత్రం ముందు అవన్నీ నడవవనేది మాత్రం వాస్తవం. సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న ఒకరు సింగరేణి సంస్థ చెల్లించే జీతం సరిపోవటం లేదనో... అత్యాశకు పోయి ఏకంగా సింగరేణి స్క్రాప్ నే దొంగతనం చేయడం విశేషం. కానీ ఆ సెక్యూరిటీ గార్డు చేసే దొంగతనం ఎవరికి తెలియదు అనుకున్నాడో ఏమో కానీ నిఘానేత్రం మాత్రం ఇట్టే పట్టేసింది. ఇల్లందు ఏరియాలో డి బ్లాక్ వద్ద ఉన్న స్క్రాప్ ను ఓ సెక్యూరిటీ గార్డు మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు కలిసి ఎంచక్కా ద్విచక్ర వాహనంపై సింగరేణి స్క్రాప్ ను తరలిస్తుండగా అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో రికార్డు అయ్యింది. ఓ సెక్యూరిటీ గార్డు స్క్రాప్ చోరీ చేసిన ఘటన సింగరేణి విజిలెన్స్ విభాగం వారికి చేరింది. దింతో సింగరేణి విజిలెన్స్ అధికారులు ఇల్లందుకు వచ్చి పూర్తిస్థాయిలో స్క్రాప్ దొంగతనం విషయంలో విచారణ నిర్వహించినట్లు సమాచారం. అంతేకాకుండా ఈ స్క్రాప్ చోరీ విషయంపై సింగరేణి అధికారులు ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. పోలీస్ అధికారులు సెక్యూరిటీ గార్డు తో పాటు ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఆ ఇరువురు ప్రైవేటు వ్యక్తులు మాత్రం తమకు ఏమీ తెలియదని, ఆ సెక్యూరిటీ గార్డ్ తమ వద్దకు వచ్చి డి బ్లాక్ వద్దకు రావాలని అడిగినట్లు అంగీకరించినట్లు తెలుస్తుంది. కాగా ఇల్లందు పోలీసులు స్క్రాప్ దొంగతనం ఘటనపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. సెక్యూరిటీ గార్డ్ గా ఉండి సింగరేణి స్క్రాప్ ను దొంగ తనం చేసిన వ్యక్తిపై విచారణ పారదర్శకంగా జరుగుతుందో లేదో తెలియాల్సి ఉంది. ఒకవేళ విచారణలో స్క్రాప్ చోరీ జరిగినట్లు నిర్ధారణ అయితే ఆ సెక్యూరిటీ గార్డు పై ఎలాంటి చర్యలు తీసుకుంటారా అనేది తెలియాలంటే వేచి ఉండాల్సిందే.

# వేసవి వేళ పిల్లలు భద్రం



(మొదటి పేజీ తరువాయి... )

తలకిందులుగా దూకడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా క్వారీ గుంతలు, ప్రాజెక్టుల వద్ద నీటి లోతు ఎక్కువగా ఉండటం, అడుగున రాళ్లు ఉండటం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

**››› ప్రతి ఏడాది పెరుగుతున్న మృతులు///**

వేసవి కాలంలో సరదాగా ఈతకు వెళ్లి మునిగి మృతి చెందుతున్న వారి సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. గత నెలలో గోదావరి లో మునిగి ఐదు గురు మిత్రులు మృతి చెందారు అలాగే కిన్నెరసాని ప్రాజెక్ట్, చెరువుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు జిల్లాలో తరచూ నమోదవుతున్నాయి. దీంతో తల్లిదండ్రులకు తీరని విషాదం మిగులుతోంది. కాబట్టి ప్రాజెక్టులు, చెరువుల వద్ద కాపలాదారులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### సరదాల మాటున ప్రమాదాలు: నాగరాజు , సిఐ, భద్రాచలం



పిల్లలు సరదాల కోసం గోదావరి, చెరువులు, కుంటల వద్దకు వెళ్లకూడదు. నీటి లోతు అంచనా తప్పితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి.

### తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి: డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, భద్రాచలం



తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి పిల్లలను ఒకంట కనిపెట్టి ఉండాలి సాధ్యమైనంత వరకు స్నేహితులతో ఈతకు పంపకపోవడమే మంచిది ఆసక్తి ఉంటే స్వయంగా స్వీయ పరిరక్షణలో నేర్పించాలి. నీటిలో ప్రమాదానికి గురైన వ్యక్తిని వెంటనే ఒడ్డుకు తీసుకువచ్చి వెల్లకిలా పడుకోబెట్టి, అవసరమైతే కృత్రిమ శ్వాస అందించాలి. అనంతరం సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాల్సిన అవసరం ఉందన్నారు.

# సుప్రీమ్ కోర్ట్ తీర్పుపై సుజాతనగర్‌లో నిరసన చేస్తున్న పాస్టర్స్

- ఇటీవల వెలువడిన తీర్పును ఉపసంహరించుకోవాలి.
- సుజాతనగర్ మండల పాస్టర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం
- న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం



**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 16:** సుజాతనగర్ మండలంలో దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ కోసం సుజాత నగర్ పాస్టర్స్ సొసైటీ అధ్యక్షులు సిహెచ్ పాల్ ఆధ్వర్యంలో కీలక కార్యక్రమం జరిగింది. ఇటీవల కాలంలో సుప్రీమ్ కోర్ట్ అఫ్ ఇండియా ఇచ్చిన తీర్పు నేపథ్యంలో దళిత క్రైస్తవులు రాజ్యాంగ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుజాతనగర్ మండల పాస్టర్స్ సొసైటీ నాయకులు మాట్లాడుతూ, దళితులు క్రైస్తవ మతంలో కొనసాగుతున్నప్పటికీ వారి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో పెద్దగా మార్పులు లేవని తెలిపారు. మాల, మాదిగ ఉపకులాలకు చెందిన అనేక కుటుంబాలు ఇప్పటికీ వెనుకబడిన వర్గాలుగానే ఉన్నాయని, వారికి అందుతున్న రాజ్యాంగ పరిరక్షణలు కొనసాగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.తీర్పు కారణంగా దళిత క్రైస్తవులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి వస్తే అది సామాజిక న్యాయానికి విరుద్ధమని వారు అన్నారు. ఈ తీర్పును ఉపసంహరించుకోవాలని, లేదా పునఃపరిశీలించాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాస్టర్లు, విశ్వాసులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.అనంతరం మండల ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంలో ముఖ్యంగా దళిత క్రైస్తవులపై ఎటువంటి హక్కుల పరిమితులు విధించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మాల, మాదిగ ఉపకులాలకు చెందిన వారు క్రైస్తవ మతంలో కొనసాగుతున్నప్పటికీ వారికి ప్రస్తుత హక్కులు యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మార్వో స్పందిస్తూ, పాస్టర్స్ సొసైటీ ఉద్దేశ్యాన్ని గౌరవిస్తున్నామని తెలిపారు. మీ సమస్యలను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మీకు న్యాయం జరిగే విధంగా నా వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, దళితుల క్రైస్తవ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అన్ని వర్గాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమం సుజాతనగర్ మండలంలో చర్చనీయాంశంగా మారింది. దళిత క్రైస్తవుల హక్కుల అంశం మరోసారి ప్రధానంగా వెలుగులోకి వచ్చింది.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



**కొత్తగూడెం, ఏప్రిల్ 16 ( ప్రజాజ్యోతి )** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ మండల స్థాయిలో క్రైస్తవ పాస్టర్లు, సేవకులు, విశ్వాసులు గురువారం కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. 2023 కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేయాలని వారు కోరారు. ఎస్సీ హోదా లేకపోవడం వల్ల విద్య, ఉద్యోగ అవకాశాల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏ కులానికి చెందిన వారైనా ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛ ఉన్నప్పటికీ ఎస్సీ వర్గాలకు చెందిన వారు క్రైస్తవ మతంలోకి మారితే హోదా కోల్పోవడం రాజ్యాంగ హామీలకు విరుద్ధమని అన్నారు. మత మార్పిడి కారణంగా హక్కులు కోల్పోవడం వివక్షకు నిదర్శనమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు సి.హెచ్. శామ్యూల్, కార్యదర్శి పాస్టర్ నాని మోజెస్, సభ్యులు సదానందం, చంద్రమౌళి, యోసేపు, ప్రమోద్, సందీప్, నెహెమ్యా, వేణుగోపాల్, క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసి బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న 40 ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. ప్రతి కేసులో దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని, చార్జ్ షీట్లు ఆలస్యం లేకుండా దాఖలు చేయాలని అధికారులకు సూచించారు. బాధితులకు చట్టపరమైన రక్షణతో పాటు ప్రభుత్వ పరంగా అందించే పరిహారం, పునరావాస సదుపాయాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అట్రాసిటీ కేసుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేసిన కలెక్టర్, సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి కేసుల పరిష్కారంలో వేగం తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే బాధితుల గోప్యత, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీ హక్కులపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మాట్లాడుతూ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల నిర్వహణలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి కేసును సున్నితంగా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ సమయానికి పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని శ్రీలత, జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, కమిటీ మెంబర్లు సామ్యా నాయక్ లకావత్ వెంకటేశ్వర్లు, లక్ష్మీ రాంబాయి, కోలూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం నుంచి రోడ్డు భద్రతలపై అవగాహన కలిగి ఉండాలి

- విద్యార్థుల చే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం





**టేకులపల్లి,ఏప్రిల్16, ప్రజాజ్యోతి:** బాల్యం నుంచే రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయుడు బాదావత్ ఫుల్ సింగ్ పేర్కొన్నారు. గురువారం టేకులపల్లి మండలం తుమ్మలచెలక గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో వినూత్నంగా ఉండేందుకు విద్యార్థులకు పాఠశాల ఆవరణలో రోడపై చిత్రాలను గీసి క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా వారికి అవగాహన కల్పించారు. హెచ్ఎం విద్యార్థులతో రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు.చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు,రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి రహదారి భద్రత కు ప్రచారకర్తగా మారాలని సూచించారు.విద్యార్థులు రోడ్డుభద్రతపై కుటుంబీకులు, బంధువులు,స్నేహితులకు వివరించి అవగాహన కల్పించాలన్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను వివరించి ప్రతీ ఒక్కరు సిగ్నల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు.రోడ్డు భధ్రతపై అవగాహన కలిగి ఉంటే సమాజానికి,రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- సుజాతనగర్ తహసీల్దార్ కి రైతు సంఘం వినతి పత్రం



**సుజాతనగర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 16 :** సుజాతనగర్ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కున్సోత్ ధర్మ మాట్లాడుతూ సుజాతనగర్ మండలంలో సుమారు 1900 ఎకరాల్లో మొక్కజొన్న రైతులు సాగు చేస్తున్నారని సింగభూపాలెం పంచాయతీ, సుజాతనగర్,సీతంపేట,లక్ష్మీదేవి పల్లి,రాఘవపురం ఉమ్మడి పంచాయతీల్లో అత్యధిక సంఖ్యలో మొక్కజొన్న పంట పండిస్తున్నారని సుమారు 70 వేల క్వింటాల మొక్కజొన్నలు పండించారని పండించిన పంటను అమ్ముకోవడానికి కొత్తగూడెం వెళ్లాలంటే రవాణా ఖర్చులు అదనంగా ఉండి రైతులు నష్టపోయే అవకాశం ఉందని, ఇప్పటికే ఈ సంవత్సరం కాలంలో సరైన పంటలు లేక రైతులు ఆగమ్య గోచరంగా ఉన్నారని అదేవిధంగా ఒక ఎకరానికి 26 క్వింటాల కొనుగోలు చేస్తామని తక్షణమే సుజాతనగర్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతులని ఆదుకోవాలని రైతు సంగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు నల్లగొపు పుల్లయ్య, వీర్ల రమేష్,కాటాల తిరుపతిరావు, గండమాల భాస్కరరావు, కొండ,కృష్ణ,చింతల శ్రీనివాసరావు, భూక్యా శంకర్,కిషన్, స్టాలిన్ పాల్గొన్నారు.

## డీ అడిక్షన్ కేంద్రం సిబ్బందికి టీ షర్ట్ కరపత్రాలు అందజేత

- అభినందించిన ప్రథమశ్రేణి న్యాయాధికారి శివనాయక్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 16 , ప్రజాజ్యోతి,** భద్రాచలంలో మద్యం, మత్తు పదార్థాలకు బానిసైన వారికి సేవలందిస్తున్న డీ అడిక్షన్ కేంద్రం సిబ్బందిని ప్రథమశ్రేణి న్యాయాధికారి శివనాయక్ అభినందించారు. గురువారంకు భద్రాచలంలో డీ అడిక్షన్ కేంద్రం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈకేంద్రంలో అందించే సేవలపై రూపొందించిన కరపత్రాన్ని శివనాయక్ ఆవిష్కరించారు. అలాగే అక్కడ పని చేసే సిబ్బందికి టీ షర్ట్ లు , క్యాప్స్. అందజేశారు. ఇప్పటి వరకు ఈ కేంద్రంలో 180 మంది చేరగా అందులో 176 మంది రోగులు చికిత్స పొంది బయటకు వెళ్లారని తెలిపారు. భద్రాచలంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు ఈ కేంద్రంలో అందించే సేవలను ఉపయోగించుకోవాలని న్యాయాధికారి శివనాయక్ తెలిపారు.

## ఆటోస్టాండు డ్రైవర్లకు వాటర్ కూలర్ అందజేసిన అరుణాచలేశ్వర ట్రస్ట్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి,** భద్రాచలంలోని బ్రిడ్జిరోడ్డులో ఉన్న ఆటో డ్రైవర్ల కోసం చిన్న అరుణాచలేశ్వర ట్రస్టు వ్యవస్థాపకులు శివ నాగ స్వామి రూ.14,50 విలువ చేస వాటర్ కూలర్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా శివనాగస్వామి మాట్లాడుతూ నిత్యం వందలాది మంది రామ భక్తులను రామాలయంకు చేరవేసే వారికి, రామ భక్తులకు ఈ వాటర్ కూలర్ ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే తమ సంస్థ ద్వారా అనారోగ్యపర మైన ఇబ్బందులు ఎదరైన వారికి సైతం ఆర్థిక చేయూతనందిస్తున్నామని వివ రించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వేముల రవి, మహేష్, మణికు మార్, దామెర్ల మాధవి పాల్గొన్నారు.

## నాటుసారా విక్రేతలపై కేసులు నమోదు

- 16లీటర్ల నాటుసారా స్వాధీనం



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** నాటుసారా విక్రయిస్తున్న నలుగు రిపై కేసులు నమోదు చేసి 16లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు భద్రా చలం ఎక్సైజ్ సీఐ రహీమున్నీసాబేగం గురువారం తెలిపారు. జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెం డెంట్ కరంచంద్ పర్యవేక్షణలో సీఐ రహీమున్నీసాబేగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నాటుసారా విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి 16 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నాటుసారా, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు అల్లూరి సీతారామరాజు, గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ చలనాలు చెల్లించాల్సిందే

- -ఈ బయ్యారం ఎస్ఐ సురేష్



**పినపాక,ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** వాహనాలకు పెండింగ్ చాలానాలను చెల్లించాలని ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ సూచించారు. గురువారం పినపాక మండలం సీతారాంపురం గ్రామం వద్ద ఎస్ఐ ఆదేశాలతో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి పెండింగ్ చలానాలను ఆన్లైన్ ద్వారా పరిశీలన చేస్తు న్నారు. పెండింగ్ చలనాలు ఉంటే వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మయ్య, సుభాష్, భద్రం, తదితరులు పాల్గొన్నారు

# గ్రామ సభకు అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలి

- ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి
- శిధిలావస్థకు చేరు కున్న హిందూ శ్మశాన వాటికను పూర్తిగా పున రుద్ధరించాలి
- గ్రామసభలో అధికారు లకు ప్రజాప్రతినిధులు, ప్రజల విజ్ఞప్తి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 16 , ప్రజా జ్యోతి,** గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో నిర్వహించే గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమా చారంతో హాజరై గ్రామసభలలో ప్రజలు లేవనెత్తిన సమస్యలకు పరి ష్కారం చూపించాలని నాలుగో అవార్డు పాలకవర్గ సభ్యులు బండారు శరత్ బాబు కోరారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మేజర్ గ్రామ పంచాయతీ గ్రామసభ లో ఆయన పాల్గొని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా పట్టణ వ్యాప్తంగా నివాస ప్రాంతాలలో 20 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్ స్తంభాలు నాసిరకంగా మారి ప్రమాదకరంగా తయారయ్యాయని వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని తొలగించి వాటి స్థానాన కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణంలో శివారు కాలనీ లలో మిషన్ భగీరథ పైపులైన్లు పగిలి పోయి మురుగునీరు చేరుతూ ప్రజ లకు అనారోగ్య సమస్యలు తలెత్తుతు న్నాయని మిషన్ భగీరథ అధికారులు కాలనీలలో పర్యటించి సమస్యను గుర్తించి పరిష్కరించాలని కోరారు. గ్రామ సభలపై ప్రజలు ఎంతో విశ్వా సంతో విజ్ఞప్తులను తీసుకొని వస్తుంటా రని అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజా సమస్యలపై వినతులను స్వీకరిం చాలని శరత్ బాబు సూచించారు. భద్రాచలం నాలుగు రాష్ట్రాలకు సరి హద్దు కేంద్రంగా ఉన్న నేపథ్యంలో ఒక తెలంగాణ నుంచే కాకుండా ముంపు మండలాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ఛత్తీ స్గడ్ ఒడిస్సా నుండి కూడా రోజు వందల సంఖ్యలో రోగులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వస్తుంటారని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో సిబ్బంది లేక అందరికీ నాణ్య మైన వైద్యం అందని పరిస్థితి ఏర్పడు తుందని జిల్లా వైద్యాధికారుల దృష్టి సారించి ప్రభుత్వ ఏరియా ఆసుప త్రిలో పూర్తిస్తాయిలో సిబ్బందిని నియ మించాలని శరత్ బాబు డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ సభలకు వైద్య అధికారులు సైతం పూర్తిస్థాయి సమాచారంతో హాజరుకావాలని కోరారు. అలాగే ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ మాట్లడుతూ భద్రాచ లంలో హిందూ శ్మశానవాటిక పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది మరియు పిచ్చి మొక్కలు , చెట్లతో నిండిపోయింది , కనీసం ట్యాంకులో నీటి సౌకర్యం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు . దహన సంస్కారాలకు అధిక రుసుము వసూలు చేస్తున్నారని ఆరో పించారు. వెంటనే ప్రజాప్రతినిధులు స్పందిచి సమస్యను పరిష్కరించాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు , తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థిని ఆత్మహత్య





**ములకలపల్లి ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:** మార్కులు తక్కువ వచ్చాయని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థాని కులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నరసాపురం గ్రామా నికి చెందిన మేకపోతుల రవి, మల్లీశ్వరి దంపతుల చిన్న కుమార్తె జాహ్నవి (16) ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం పూర్తి చేసింది. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 340 మార్కులు సాధించింది. ఫలి తాలు వెల్లడైన నాటి నుంచి ముభావంగా ఉండి, తండ్రితో "మార్కులు తక్కువ వచ్చాయి, నేను మళ్లీ ఇంప్రూవ్ మెంట్ రాస్తా" అని చెబుతూ ఉంది.గురువారం కుటుంబ సభ్యులు ఉపాధి పనులకు వెళ్లిన సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పని నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి మంగపేట ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు అప్పటికే జాహ్నవి మృతి చెందినట్లు ధ్రువీకరిం చారు. బాలిక తండ్రి రవి ఫిర్యాదు మేరకు ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాలిక మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:** నూతనంగా తెలం గాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యు లుగా ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం బుధవారం తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సమగ్ర సమీక్ష




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 16,(ప్రజా జ్యోతి)** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని మండ లాల వారీగా సమగ్రంగా పరిశీలించారు. స్లాబ్ స్థాయికి చేరిన ఇళ్లు, పూర్త యిన ఇళ్లు, మార్కింగ్ చేసినవి, ఇంకా మార్కింగ్ చేయని ఇళ్ల వివరాలను ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా ఆలస్యం జరుగుతున్నట్లయితే తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచిస్తూ, లబ్ధిదారులతో నిరంతర సమన్వయం కొనసా గించాలని తెలిపారు. నిర్మాణ సామగ్రి సరఫరా, ముఖ్యంగా ఇసుక రవాణా సక్రమంగా జరుగుతున్నదా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఎక్కడైనా ఇసుక కొరత లేదా రవాణా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపించాలని సూచిం చారు.మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికా రులు తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ దశలు, పూర్తి స్థాయి వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. ప్రతి ఇల్లు ఏ దశలో ఉందో నిరంతరం పర్యవేక్షిస్తూ నివేదికలు సమర్పించాలని తెలి పారు.దీనితో పాటు పారిశుద్ధ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ, డంపింగ్ వివరాలు వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుద్ధ కార్మి కుల పనితీరును పర్యవేక్షిస్తూ పట్టణాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయా లని ఆదేశించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సమయానికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# హక్కుల మాదిరిగానే బాధ్యతలను నిర్వర్తించాలి

- చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్లనే పెద్ద ప్రమాదాలు
- ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి: ఎస్పీ రోహిత్ రాజు






**ఇల్లందు, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:** ప్రతి ఒక్కరూ హక్కుల మాదిరిగానే బాధ్యతలను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇల్లందు బుధవారం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఐత ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎరైవ్ – ఎలైవ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిన్న చిన్న నిర్లక్ష్యాల వల్లనే పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఎరైవ్ – ఎలైవ్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. అందులో భాగంగా నాలుగవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా సంభవిస్తాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్లనే జరుగుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, సుదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగ్గా కనిపించకపోవడం వల్లనే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని సూచించారు. అనంతరం ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, చూపు సమస్యలు గుర్తించిన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేయడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు. అనంతరం మహిళా సర్పంచులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజును శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా అందరి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు నేతృత్వంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ ఆధ్వర్యంలో పోలీస్, ఫారెస్ట్, సింగరేణి ఎస్ అండ్ పిసి, పలువురు యువతతో కలిసి ఇల్లందు పట్టణంలోని ప్రధాన సెంటర్ల మీదుగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరిండెంట్ కరంచంద్, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర దానియల్, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెల రాజు, ఇల్లందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య, తహాసిల్దార్ సూర్యనారాయణ, ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు, ఎంపీడీవో ధన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ గణేష్, ప్రజా పాలన ప్రత్యేక ప్రణాళిక 99రోజా కార్యక్రమం మండల ఇంచార్జ్, పశు వైద్యాధికారి డాక్టర్ విజయ, ఇల్లందు, టేకులపల్లి సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎంఈఓ ఉమాశంకర్, ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ అరుణకుమారి, వ్యవసాయ శాఖ ఏవో సతీష్ కుమార్, హౌసింగ్ ఏఈ ఉష, ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ హర్షవర్ధన్, పోలీస్ అధికారులు, పంచాయతీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

## సిహెచ్ సి లో హెల్త్ క్యాంప్



**చర్ల, ఏప్రిల్ 16: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్లలో మండలంలోని ఆటో, ట్రాక్టర్, కారు, లారీ, బస్ మొదలగు డ్రైవర్లు అందరికీ కంటి పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసారు. ఈ ఆరోగ్య శిబిరం లో ప్రతి ఒక్కరికి బి పి, షుగర్ టెస్ట్ ల తోపాటు కంటి పరీక్షలు చేయటం జరిగినది . ఈ కార్యక్రమంలో అర్హులైన అయిదు మంది ఆరోగ్య సేవలు పొందారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎం ఎండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

## విస్తరణ పేరుతో వేధింపులు ఆపాలి

- జగన్నాధపురం పంచాయితీ కార్యదర్శిపై హైకోర్టుకు వేళతాం..
- సిపిఐ మండల కార్యదర్శి ఎండి యూసఫ్



**ములకలపల్లి, ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి:** జగన్నాధపురం పంచాయితీ కార్యదర్శి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులతో కలిసి వ్యాపారస్తులను బెదిరిస్తూ నోటీసులు ఇస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి ఎండీ యూసుఫ్, నాయకులు ఎస్కే జబ్బార్ ఆరోపించారు. గురువారం జగన్నాధపురంలో వారు పర్యటించి బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఈ విషయం పై హై కోర్టులో పిల్ వేస్తామని తెలిపారు. అభివృద్ధి కోసమైతే అందరూ సహకరిస్తారని, అభివృద్ధి పనులు మంజూరు లేని చోట హడావుడి ఎవరి మేప్పు కోసమో అర్థం కావడం లేదన్నారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సి వచ్చినా ముందుగా బాధితులకు పరిహారం చెల్లించడం తప్పనిసరి అని, ఇతర ప్రాజెక్టుల్లో అదే విధానం అమలు చేసినట్టు గుర్తుచేశారు. స్థానికంగా రోడ్డు విస్తరణలో బాధితులకు ఆర్అండ్ఆర్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ములకలపల్లి మండల కేంద్రంలో 50 అడుగుల రోడ్డు విస్తరణ కోరినా 40 అడుగులకే పరిమితం చేసి, జగన్నాధపురంలో మాత్రం 50 అడుగులపై పట్టుబడటం అనుమానాస్పదమని విమర్శించారు. అధికారులు ప్రజల మనోభావాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎర్రగుంట పీహెచ్‌సీకి నూతన వైద్యాధికారి డాక్టర్ మనోజ్ బాధ్యతల స్వీకారం



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన వైద్యాధికారిగా డాక్టర్ మనోజ్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ సేవలందించిన డాక్టర్ ప్రియాంక ఉన్నత విద్యాభ్యాసం కోసం బదిలీపై వెళ్లడంతో, వారి స్థానంలో డాక్టర్ మనోజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ, ఎర్రగుంట పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాలను ప్రజలకు చేరవేస్తూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన చికిత్స అందేలా కృషి చేస్తానన్నారు. నూతన వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మనోజ్‌కు ఆరోగ్య కేంద్ర సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్, సీహెచ్ఓ వాణి, జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి వెంకటేశ్వర్లురావు, ఆరోగ్య విస్తరణ అధికారి జయలక్ష్మి , ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రకాశరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





**పినపాక, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి):** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. గురువారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లోని జీవిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లక్ష్యం ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ప్రయోజనం చేరేలా చేయడమేనని అన్నారు. అయితే, పథకాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల కొంతమంది అధికారులు సక్రమంగా అమలు చేయడంలో విఫలమవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు తమ శాఖల పరిధిలో ఉన్న పథకాలపై పూర్తిగా అవగాహన పెంపొందించుకుని, వాటిని ప్రజలకు చేరువ చేయడంలో బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులను అడిగి ఆయా శాఖల్లో అమలవుతున్న పథకాల అమలు పరిస్థితులు, లబ్ధిదారుల వివరాలు, ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, విద్యుత్, వ్యవసాయం, సంక్షేమ శాఖల పనితీరును సమీక్షిస్తూ, ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ పథకాలను ప్రజలకు మరింత విస్తృతంగా చేరవేసే బాధ్యత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులపై కూడా ఉందని అన్నారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని, అందుకు ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. అనంతరం అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ తాతారావు, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్రస్వామి, ఏవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, ఎంఈఓ నాగయ్య, భగీరథ ఎఈ ప్రవీణ్ ,వివిధ శాఖల ఏఈలు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, 23 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల ప్రజలు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్దిదారులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమావేశం



**ములకలపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం నిర్వహించారు. తెలంగాణ గేయంతో సమావేశాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారులు ప్రస్తావించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య రంగాల్లో జరుగుతున్న కార్యక్రమాలపై సమగ్రం గా చర్చించారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను త్వరగా గుర్తించి, తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని మండల ప్రత్యేక అధికారి రమేష్, ఎంపీడీవో డి. రామారావు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ భాగ్యలక్ష్మి , మండల వ్యవసాయ అధికారి అరుణ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ శివ ప్రసాద్, ఎఫ్ఆర్ఓ రవికిరణ్, ఐసీడీఎస్ ఏసీడీపీఓ సీత, ఏపీఓ హుస్సేన్ అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

- **ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాందాస్ బృందం**



**అశ్వారావుపేట, ఏప్రిల్ 16,ప్రజా జ్యోతి :** ప్రైవేట్ ఆస్పత్రిలో నిర్వాహకులు డాక్టర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డా. రాందాస్ అన్నారు. గురువారం పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్ లో డయాగ్నోస్టిక్ సెంటర్ లను ఆయన తమ బృందంతో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన పత్రిక విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. తుకారం రాథోడ్ ఆదేశాల మేరకు ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేయడం జరిగిందని నిబంధనలను పాటించని ఆసుపత్రులకు డయాగ్నొస్టిక్ సెంటర్ లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి , డిపీఎమ్ఓ మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసాని గురుకుల పాఠశాలలో అసలేమి జరుగుతోంది

- **ముగ్గురు విద్యార్థులు ఘర్షణ పడగా ఇంటికి వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చిన ఒక విద్యార్థి**
- **డబ్బులు ఇవ్వాలంటూ ఇద్దరు విద్యార్థులపై ఒక విద్యార్థి ఘర్షణ కు దిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి**
- **పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో రిజర్వాయర్ కు పరుగులు తీసిన విద్యార్థులు**
- **విద్యార్థుల ప్రవర్తన పై ఉపాధ్యాయులు మందలిస్తే ఘర్షణకు దిగుతున్న విద్యార్థుల బంధువులు**
- **పాఠశాలలో కోతులతో హడలిపోతున్న విద్యార్థులు**
- **కిన్నెరసాని గురుకుల పాఠశాల తీరుపై జిల్లా కలెక్టర్ _ఐటీడీఏ పీవో స్పందించాలి**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని గ్రామంలో గల గురుకుల పాఠశాలలో అసలేం జరుగుతోంది! గురుకుల పాఠశాలలో గత మూడు రోజుల క్రితం ఇద్దరు విద్యార్థులపై మరో తోటి విద్యార్థి డబ్బులు ఇవ్వాలంటూ ఘర్షణ పడగా సదరు విద్యార్థి ఇంటికి వెళ్లి తన తల్లిదండ్రులను తీసుకొని తిరిగి పాఠశాలకు వచ్చిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జితేందర్ అనే విద్యార్థి తన తోటి స్నేహితులైన రవికాంత్ ,గణేష్‌లను డబ్బులు ఇవ్వాలంటూ తరచు ఒత్తిడి చేస్తుండగా మూడు రోజుల క్రితం ముగ్గురు విద్యార్థుల మధ్య ఘర్షణ జరగడంతో భయాందోళనకు గురైన జితేందర్ అనే విద్యార్థి ఎవరికి చెప్పకుండా పాఠశాల నుండి బయటకు వెళ్లి పక్కనే ఉన్న గురుకుల కళాశాలలో చదువుతున్న తన సోదరుడి వద్దకు జితేందర్ వెళ్ళాడు, పాఠశాల నుండి బయటకు వెళ్లిన విద్యార్థి జితేందర్ ఆచూకీ కోసం పాఠశాల ప్రిన్సిపల్ ఎంక్వయిరీ కోసం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా వెంటనే తల్లిదండ్రులు తన కుమారుడు జితేందర్ కోసం గురుకుల పాఠశాల పక్కనే ఉన్న గురుకుల కళాశాలలో చదువుతున్న జితేందర్ సోదరుడికి ఫోన్ చేశారు, అప్పటికే పాఠశాల నుండి బయటకు వెళ్లిన జితేందర్ తన సోదరుడి వద్ద ఉన్నట్లు తల్లిదండ్రులు గుర్తించారు, వెంటనే ఈ సమాచారాన్ని జితేందర్ తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ కుమార్ కు సమాచారం అందించారు, ఇది ఇలా ఉండగా ముగ్గురు విద్యార్థుల ఘర్షణ విషయంపై ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులపై మహిళా ఉపాధ్యాయులపై ఘర్షణకు దిగడంతో పాటు విష పదజాలంతో దూషించారని పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపల్ పాపాయ్యారు, విద్యార్థుల పట్ల తాము ఎంత జాగ్రత్త పడిన 800 ఎకరాలు కలిగిన గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు ఖాళీ సమయంలో తమకు తెలియకుండానే బయటకు వెళ్లి సమీపంలో ఉన్న కిన్నెరసాని రిజర్వాయర్ వద్దకు, అటవీ ప్రాంతానికి వెళ్తున్నారని , అదేవిధంగా పాఠశాలలో కోతులు సంచరించడంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని , వారంలో ఒకసారైనా విద్యార్థులను కోతులు కాటేస్తున్నాయని తెలిపారు , ఈ విషయంపై ఇటీవల పాఠశాల సందర్శించిన సెక్రటరీ కు, సంబంధిత శాఖల అధికారులకు, గత కలెక్టర్ కు సమస్యను విన్నవించామని తెలిపారు, పాఠశాలకు ప్రహరీ గోడ ఉంటే కొన్ని సమస్యలు తీరుతాయని ప్రిన్సిపల్ ప్రజా జ్యోతి కి వివరించారు, ఇకపోతే ముగ్గురు విద్యార్థుల ఘర్షణ విషయంపై సంబంధిత ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్కు వెళ్లగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పోలీసులు విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల సిబ్బందిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లిఖితపూర్వకంగా రాయించుకొని పంపించినట్లు సమాచారం, ఏదేమైనప్పటికీ కిన్నెరసాని గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన ప్రహరీ గోడను నిర్మించి, కోతుల బెడదను నివారించి , విద్యార్థుల మధ్య ఇలాంటి ఘర్షణలు పునరావృత్తం కాకుండా విద్యార్థులు అందరూ కలిసి మెలిసి ఐక్యంగా ఉండే విధంగా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని , గురుకుల పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం పై, పాఠశాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ _ఐటిడిఏ పిఓ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు

## సింగరేణిని కాపాడుకుందాం

- **కార్మికుల వేతనాల కొరకు ప్రతి నెల 350 కోట్ల పైనే సంస్థ అప్పులు తెస్తోంది**
- **తెలంగాణ విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన 51 వేల కోట్లు రాబట్టాలి**
- **సింగరేణి రక్షణకై 28న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**
- **సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మంద నరసింహారావు, తుమ్మల రాజిరెడ్డి**



**మణుగూరు, ఏప్రిల్ 16, (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందని, సింగరేణి సంస్థ ప్రతి నెల కార్మికుల జీతాల కోసం 350 కోట్ల పైనే అప్పులు చేస్తుందని సింగరేణిని కాపాడుకుందాం అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మంద నరసింహారావు, తుమ్మల రాజిరెడ్డిలు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం పీకేఓసీ–2, కేపియుజి మైన్, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్, సివిల్ డిపార్ట్మెంట్, జిఎం కార్యాలయంలలో మీటింగ్ లో పాల్గొని వారు మాట్లాడారు. అన్ని ఉండి అల్లుడి నోట్లో శని అన్న చందంగా సింగరేణి సంస్థ పేరుకే లాభాలు వస్తున్నా తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు సంస్థల నుండి రావలసిన 51 వేల కోట్ల బకాయిలు రాక అప్పుల ఊబిలో సంస్థ కూరుకుపోయిందని మండిపడ్డారు. దీంతో భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఈ పరిస్థితి మారకం ముందే సింగరేణి కార్మిక వర్గం నడుం బిగించాలని తెలిపారు. ఏప్రిల్ 28న చలో హైదరాబాద్ విద్యుత్ సౌధా ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణి విద్యుత్ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన 51 వేల కోట్ల బకాయిలను రాబట్టేందుకు సింగరేణి కార్మికులు సిద్ధం కావాలన్నారు. ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు తీసే పని సింగరేణి పర్మినెంట్ కార్మికులతో చేపట్టాలన్నారు. 40 సంవత్సరాలకు పైగా సింగరేణిని కాపాడే ప్రాజెక్టులు, నైనీ బ్లాకులు ప్రైవేటు వారికి కాకుండా సింగరేణి కార్మికులతో చేపట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని అభిప్రాయపడ్డారు. సింగరేణి రక్షణ కొరకు ఈనెల 28న విద్యుత్ సౌధా, సెక్రటేరియట్ ముట్టడి ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సింగరేణి సంస్థను ఆర్థిక ఇబ్బందుల నుండి రక్షించేందుకు కార్మికులందరూ కదిలి రావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సంవత్సర కాలంగా ఆగిపోయిన కారుణ్య నియామకాలను పునః ప్రారంభించాలని తెలిపారు. సింగరేణి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ప్రధానంగా సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకం అమలు చేయాలన్నారు. సింగరేణి పరిరక్షణ కొరకు కార్మికులు ఐక్యం కావాలన్నారు. సింగరేణిలో జరుగుతున్న అనేక కుంభకోణాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణిని రక్షించుకునేందుకు మరియు కార్మిక సమస్యల పరిష్కారం చేసుకునేందుకు కార్మికులందరూ సన్నద్ధం కావాలన్నారు. అలాగే గెలిచిన ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు పూర్తయినా కూడా ఏ ఒక్క ప్రధాన సమస్యను పరిష్కారం చేయకుండా అగ్రిమెంట్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. మరొక్కసారి ఎన్నికల ముందు కార్మికులను మోసం చేసేందుకు చేసే ప్రయత్నాలను కార్మికులు తిప్పికొట్టాలని పేర్కొన్నారు. మణుగూరు డిప్ సైడ్ బ్లాకు సింగరేణికి వచ్చినట్లే వచ్చి చేజార్చిన రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్య వైఖరిని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రైవేటు వారికి అప్ప చెప్పేందుకే ఇలాంటి కుట్ర చేశారని దుయ్యబట్టారు. మణుగూరు ఓసి–2 సింగరేణికి రాకపోతే మణుగూరు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరు వెంకటరత్నం, మాచారపు లక్ష్మణరావు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సాయి కృష్ణ, ఎండి. ముజాఫర్, నల్లెల విల్సన్ రాజు, ముత్యాల సుమన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు, మండల కన్వీనర్ కొడిశాల రాములు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్ల చావిడిపై కక్షసాధింపా?

- ఆశిర్ఖానాపై బురదజల్లే ప్రయత్నం ముదురింది
- మత విద్వేషాలు రెచ్చగొడుతున్న దళిత నేత
- స్థానికులను రెచ్చగొట్టి ఉద్రిక్తత సృష్టిస్తున్న కూసపాటి తీరు
- శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తున్న చర్యలు
- దళిత నేత బెదిరింపుల కారణంగా భయాందోళనలో బాధిత కుటుంబం





**కొత్తగూడెం, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)** కొత్తగూడెం పట్టణంలోని మెదర్ బస్తీ ప్రాంతంలో ఆశిర్ఖానా (పీర్ల చావిడి) నిర్వాహకులపై బురదజల్లే ప్రయత్నం ముదరడంతో మత విద్వేషాలకు దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి. ఆశిర్ఖానాను తొలగించాలని ఒత్తిడి తెస్తూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లుగా దళిత కుల సంఘ నేత వ్యవహరిస్తున్న తీరు స్థానికంగా ఉద్రిక్తతలకు కారణమవుతోందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. బాధితుడు కాటం తేజ తెలిపిన వివరాల ప్రకారం తను దళిత కులానికి చెందిన వారైనప్పటికి వారి కుటుంబానికి ఎంతో నమ్మకమైన ముస్లిం మతంలో గత ఎనిమిదేళ్లుగా మొహరం వేడుకలను శాంతియుతంగా నిర్వహిస్తూ వస్తున్నామని మూడు సంవత్సరాలుగా స్థానిక ప్రజల సహకారంతో ముస్లిం భక్తుడు దానంగా కేటాయించిన స్థలంలో ఆశిర్ఖానాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో హిందూ, ముస్లిం కుటుంబాలు కలిసిమెలిసి పాల్గొంటూ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇటీవల దళిత కుల సంఘ నాయకుడు కూసపాటి శ్రీనివాస్ అనే వ్యక్తి మెదర్ బస్తీ ప్రాంతానికి ఎటువంటి సంబంధం లేకపోయినప్పటికి ఆశిర్ఖానా తొలగించాలని ఒత్తిడి తెస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ మహిళలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని అక్రమ కేసులు పెడతానని భయపెడుతున్నాడని బాధితుడు పేర్కొన్నారు. హిందూ, ముస్లిం కుటుంబాలు అన్నదమ్ముల్లా కలిసికట్టుగా ఉన్న ప్రాంతంలో ఇలాంటి చర్యలు విభేదాలకు దారి తీసే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే శాంతియుతంగా కొనసాగుతున్న వాతావరణాన్ని భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నత అధికారులు తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించి శాంతి భద్రతలు కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### మత విద్వేషాలు రెచ్చగొడుతున్న దళిత నేత తీరు

మెదర్ బస్తీ ప్రాంతంలో ఆశిర్ఖానా (పీర్ల చావిడి) విషయమై కుల సంఘ నేత కూసపాటి శ్రీనివాస్ మాదిగ అని చెప్పుకుంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితుడు కాటం తేజ ఆరోపించాడు. మెదర్ బస్తికి సంబంధం లేకపోయినా ఉద్దేశపూర్వకంగా కొంతమందిని రెచ్చగొట్టి మత విద్వేషాలు రగిలించేలా దళిత నేత తీరు ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశాడు. హిందువులు పూజించే గ్రామ దేవతల గురించి కూడా అవమానకరంగా మాట్లాడడమే కాకుండా ఎస్సీ కులానికి చెందిన తనపై కుల వివక్షతో వ్యాఖ్యలు చేశాడని అందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని బాధితులు తెలిపారు. మతపరమైన వ్యాఖ్యలతో స్థానికులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని వాపోయారు. సుమారుగా మూడు సంవత్సరాల నుండి ఎటువంటి ఆరోపణలు లేకుండా అత్యంత ఘనంగా ఆశిర్ఖానా నడిపిస్తున్నట్టు తెలిపారు. అనేక అన్నదానా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. గత రెండు నెలలుగా మాత్రమే పీర్ల చావిడి ఏర్పాటు వలన దగ్గు, జలుబు వంటి రోగాలు వస్తున్నాయని దళిత నేత తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆశిర్ఖానా తొలగించాలంటూ నిరంతరం ఒత్తిడి తెస్తూ మహిళలను ముందుకు నెట్టి గొడవలకు దారి తీస్తున్నాడని ఆశిర్ఖానానడిపించే తమ కుటుంబం పై అక్రమ కేసులు పెడతానంటూ బెదిరిస్తున్నాడని ఆరోపించాడు. పీర్ల వద్ద కోళ్లు కోస్తున్నావని చేతబడి చేస్తున్నావని ఆరోపిస్తూ కేసులు పెడతానని భయపెడుతున్నాడని తెలిపారు. ఈ చర్యలు ప్రాంతంలో మత విద్వేషాలకు దారి తీసే పరిస్థితి నెలకొల్పుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ అధికారులు కూసపాటి శ్రీనివాస్ పైకఠిన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.



### బాధిత ప్రజలకు అండగా ఉంటాను : కూసపాటి శ్రీనివాస్

మెదర్ బస్తీ ప్రాంతంలోని ఆశిర్ఖానా కారణంగా స్థానికులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కూసపాటి శ్రీనివాస్ పేర్కొన్నట్టు స్థానికులు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ స్థలాన్ని తొలగించాలని ప్రయత్నిస్తున్నానని ఆయన వివరణ ఇచ్చినట్లు చెప్పారు. తనది న్యాయమైన పోరాటం అంటూ ఘటన స్థలంలో తన అభిప్రాయాన్ని వెల్లడించినట్టు సమాచారం. బాధిత ప్రజలకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని పేర్కొన్నట్టు స్థానికులు వివరించారు.

# కష్టం కోసం వచ్చి....కానరాని లోకాలకు

- రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి.....మరో ముగ్గురికి తీవ్ర గాయాలు





**అశ్వారావుపేట ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి :** లారీ, ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్, రోజువారీ కూలీ చనిపోగా ఇద్దరు పరిస్థితి విషమంగా మారి మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అశ్వారావుపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో గురువారం రైస్ లోడుతో కరీంనగర్ నుండి వైజాగ్ వెళుతున్న లారీ ఆటోని ఢీ కొట్టి అదుపుతప్పి కూలీలతో ఎదురుగా వస్తున్న కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీ ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో పట్టణంలోని పేరాయిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ చిట్టూరి కృష్ణయ్య (52), ఊట్లపల్లి గ్రామానికి చెందిన కొవ్వాసి నాగరాజు (35) అక్కడికక్కడే మృతి చెందారు. ఊట్లపల్లి చెందిన సోయం రమేష్, ఏపీలోని టీ నర్సాపురం మండలం రావమ్మ గూడెం గ్రామానికి చెందిన మడకం సోమరాజు, మడకం సంతోష్ తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. తండ్రి సోమరాజును ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ కు తరలించగా కొడుకు సంతోష్ ను కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గద్దల వెంకటరావు ఆటో డ్రైవర్ స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదంలో అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ రైతు వేదిక వద్ద జరుగుతున్న కార్యక్రమానికి అటెండ్ అయ్యేందుకు ఆగగా వెనక నుండి లారీ ఆటోను ఢీకొనడంతో ఆటో అడిషనల్ కలెక్టర్ కారు వెనుక భాగాన ఢీ కొట్టింది. కారు స్వల్పంగా ధ్వంసం అయింది. కారులో ఉన్న అడిషనల్ కలెక్టర్ క్షణంలో ప్రమాదం నుండి తప్పించుకున్నారు. కాగా కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీకి చెందిన ట్రాక్టర్ ఇంజన్ రెండు భాగాలుగా విడిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పారిపోవడంతో క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీస్ లు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పెండింగ్‌లో ఉన్న అటవీ, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 16, (ప్రజా జ్యోతి)** కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో కలిసి అసైన్డ్ భూముల అంశంపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ,ఈ సమావేశంలో కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో అసైన్డ్ భూములకు సంబంధించిన వివిధ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అసైన్డ్ భూములపై అక్రమ ఆక్రమణలను కఠినంగా అరికట్టాలని, ఎక్కడైనా అక్రమాలు గుర్తించిన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూముల రికార్డులను సక్రమంగా నవీకరించి, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు .సర్వే నెంబర్ వారీగా ప్రభుత్వ, అటవీ, అసైన్డ్ భూముల పూర్తి వివరాలను సేకరించి సమగ్ర నివేదికలను తక్షణమే అందజేయాలని సూచించారు. భూముల ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు, ఆక్రమణల వివరాలు వంటి అంశాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ఆక్రమణకు గురైన భూములపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మరే ఇతర ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అసైన్డ్ భూములకు సంబంధించిన అన్ని అంశాలలో నిర్లక్ష్యం లేకుండా, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట,అదనపు కలెక్టర్ వేణుగోపాల్ రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్



**టేకుల పల్లి, ఏప్రిల్16, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలోని సిఈఆర్ క్లబ్లో సింగరేణి ఉద్యోగులకు క్వాటర్స్ కౌన్సిలింగ్ ఏరియా జిఎం కృష్ణయ్య ఆదేశాల మేరకు గురువారం ఎస్ ఓ టు జి ఎం రామస్వామి ఫ్రెష్ అల్లాట్మెంట్ అర్హులైన ఉద్యోగులకు ఎం.డి క్యార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం మాట్లాడుతూ హాజరైె ఉద్యోగులు అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని ఆయన తెలిపారు. అలాగే క్వార్టర్ అలాట్మెంట్ కమిటి సభ్యులు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణం గా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో డిజియం (పర్సనల్)అజ్మీర తుకారాం,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.సుధాకర్,క్లార్క్ జి.వీరన్న ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాసంస్థల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల సామాజిక సంక్షేమ గురుకులాల ఆధ్వర్యంలో నడుస్తున్న రెగ్యులర్ జూనియర్ కళాశాలలో, వృత్తి విద్య, సైనిక కళాశాలలో 2026–2027 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి. బాలరాజు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించబడనున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రవేశాలు గురుకుల ప్రవేశ పరీక్ష ద్వారా నిర్వహించబడనున్నాయని, ఈ నెల 6 నుండి 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మీ సేవ కేంద్రాలు లేదా అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, మే 15న పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.